

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | అక్టోబర్ 28,2023 | www.navatelangana.com

చెంచులకు వసతులు కరువు

- తాగునీటి సమస్య
- సీసీ రోడ్లకు నోచుకోని కాలనీ
- మరుగుదొడ్లు లేవు బిల్లులు రాలేదు
- పెన్షన్ రావడం లేదు
- వ్యవసాయం చేసేందుకు భూములు లేవు

▸ వివరాలు మధ్యపేజీల్లో...



ఎర్ర రాజమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి

- యాక్సిడెంట్ చేసిన వ్యక్తిపై దాడి
- బాధితులు నాలుగు లక్షల 50 వేలకు కుదిరిన రాజి
- పోలీస్ స్టేషన్ ముందు రేపూరు గ్రామస్తులు ఆందోళన

▸ వివరాలు 2 పేజీల్లో...



కాంగ్రెస్ పాలనలో కర్ణాటకలో కటిక చీకటి


- రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు
- కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగిన మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పాలనలో కర్ణాటకలో కటిక చీకట్లు అలుముకొన్నాయని.. కాంగ్రెస్‌ను గెలిపించి తాము పెనం నుంచి పొయ్యిలో పడ్డట్ట యిందని కన్నడ ప్రజలు లబోది బోమంటున్నారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అక్కడ రైతులకైతే పట్టుమని 5 గంటల కరెంట్ కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొన్నదని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మహబూబ్ నగర్ రూరల్ మండల పరిధిలోని పోతన్ పల్లి, మాచన్ పల్లి, రామచంద్రపురం గ్రామాల్లో మంత్రి పర్యటించారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కర్ణాటక పరిస్థితి మనకు దాపురుస్తుందనే విషయాన్ని ప్రజలు గుర్తుంచు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారం నిర్వహించిన మంత్రి.. గ్రామ కూడళ్లలో స్థానికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పాలనలోని కర్ణాటకలో కరెంట్ కష్టాలను వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తూ సబ్ స్టేషన్లలో మొసళ్లను తెచ్చి వదిలి నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు అందిస్తున్న పథకాలను కేవలం ఒక్క నెల రోజులు మాత్రం ఆపగలరని ఆ తర్వాత కానీ ఎవరూ ఆపలేరని అన్నారు. ప్రతి పేద మహిళలకు రూ.3 వేల భృతి అందించి పేదలకు అండగా నిలుస్తామని అన్నారు. జనవరి నుంచి వంటగ్యాస్ రూ. 400కే అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి సన్నబియ్యం ఇస్తామన్నారు. పాలమూరు ప్రాజెక్టులో భాగంగా కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే కాలువలు తవ్వి సాగునీటిని అందిస్తామన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతయ్య యాదవ్, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నరసింహారెడ్డి, ఎంపీపీ సుధాశ్రీ, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, నాయకులు రవిందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

జోరు తగ్గిన కారు

- జోరందుకున్న హస్తం హవా
- ఎమ్మెల్సీలు దామోదర్ రెడ్డిలు కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్లో చేరిక
- అభ్యర్థులను ముందుగా ప్రకటించుకున్న అధికార పార్టీలో అస్తమతి
- చేరికలతో పుంజుకుంటున్న కాంగ్రెస్
- వ్యక్తిగత వ్యవహారాల వల్ల అధికార పార్టీకి గడ్డకాలం



శాసనసభ ఎన్నికలకు సమయం ఆసన్నమైన కొద్దీ వాస్తవాసి పెరుగుతుంది. ముందుగా అభ్యర్థులను ప్రకటిం చుకున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యేల పనితీరు వల్ల కారు జోరు తగ్గింది. నాయకులకు సరైన అవకాశం రాలేదన్న కారణంతో అనేకచోట్ల తిరుగుబాటు జెండాలు ఎగురవేశారు. ఆత్మగౌరవం లేని చోట అధికారం ఉన్న వ్యర్థమేనన్న భావనతో ఒక్కొక్కరు కారు దిగి అస్తగతం అవుతున్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ భూములు లేని నిరుపేదలకు నిరుద్యోగులకు దళిత బహుజనులకు చేసిందేమీ లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ప్రత్యమ్నాయ రాజకీయాల వైపు ప్రజలు తొంగి చూస్తున్నారు.

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వివరాలు 2 లో...

ర్యాండమైజేషన్‌తో సిబ్బందికి ఎన్నికల విధుల కేటాయింపు : కలెక్టర్

కందనూలు : నాగర్‌కర్నూలు జిల్లాలో 4 నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు, 4546మంది ప్రభుత్వ ఉద్యోగస్తులను ఎన్నికల పోలింగ్ సిబ్బందిని ఒకటవ ర్యాండమైజేషన్ ద్వారా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చం పేట నియోజకవర్గాల వారీగా 817పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందిని కేటాయి ంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ కార్యాయలంలో కలెక్టర్ కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా 4546మంది పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ర్యాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని కేటాయిం చామన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను, ఇతర పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేశామన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు కేటాయించిన ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 4546మంది సిబ్బందిలో 3088మంది పురుషులు, 1458మంది మహిళ సిబ్బంది అసెంబ్లీ ఎన్నికల విధుల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఈ డిస్టిక్ మేనేజర్ నరేష్, ఎన్ ఐసీ మేనేజర్ హర్షద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఎజెండాని మేనిఫెస్టోలు అవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ - వనపర్తి

కార్మికుల ఏజెంట్ అనే రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలో అవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎం రాజు అధ్యక్షతన వనపర్తి జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయని, అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నారన్నారు. కాబట్టి కార్మికుల మేనిఫెస్టో తెలంగాణ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు విడుదల చేశాయన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు అధ్యక్షులకు మేనిఫెస్టో కాపీలను అందజేసినట్లు వివరించారు. వనపర్తి జిల్లాలో కూడా జిల్లా కార్మికులకు అనుగుణంగా ఈ రాజకీయ పార్టీలు జిల్లా ప్రణాళికలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఆర్ . ఎన్ .రమేష్, ఎస్



.రాము, గోపాలకృష్ణ, బుచ్చమ్మ, మదన్ తదితరులు పాల్గొన్నారు.

జోరు... తగ్గిన కారు



(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో కొడంగల్ షాద్‌నగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వెళ్లాయి. మిగతా 12 ఐదు నియోజకవర్గాల పరిధిలో ఉన్నాయి. 2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 13 స్థానాల్లో అధికార పార్టీ విజయం సాధించింది. కొల్లాపూర్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచిన బీరం హర్షవర్ధన్ రెడ్డి అనతి కాలంలోనే అధికార పార్టీలో చేరిపోయారు. అధికార పార్టీలో ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పినప్పటికీ ఎమ్మెల్యేల పని విధానం సరిగ్గా లేదన్న అసంతృప్తి ఆయా నియోజకవర్గాల్లో నెలకొంది. 2023లో జరగనున్న శాసనసభ ఎన్నికలకు బి ఆర్ ఎస్ నుండి ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేశారు. వారికి బీఫామ్ సైతం అందజేశారు. కాంగ్రెస్ ఈయనది మంది అభ్యర్థులను ఖరారు చేయగా బీజేపీ ఇప్పటివరకు రెండే స్థానాలను ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం చివరి దశలో ఉంది. అధికార పార్టీ బిఆర్ ఎస్ అభ్యర్థుల వ్యవహార శైలి సరిగ్గా లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్సీలుగా గెలుపొందిన కసిరెడ్డి నారాయణరెడ్డి కూచుకుల దామోదర్ రెడ్డిల పట్ల స్థానిక ఎమ్మెల్యేల వ్యవహార శైలి పట్ల తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రజలకు సేవ చేయాలని ఎంత ఉన్నా ఎమ్మెల్యేల ఒత్తిడి వల్ల ప్రజల్లోకి వెళ్లడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సొంత కార్యకర్తలపై పోలీసులు కేసులు పెడుతున్నారనీ వారు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తమ నియోజకవర్గ అభివృద్ధి పనులను ఖర్చు చేయాలన్న ఎమ్మెల్యే అనుమతులు తీసుకో వాల్సిన దుస్థితి పట్టిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకే గత్యంతరం లేక ఎమ్మెల్సీ పదులకు రాజీనామా చేసి ప్రజల్లోకి వచ్చామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే బిఆర్ఎస్ నుండి నాయకులు మొదలుకొని కార్యకర్తల దాకా కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. నవంబర్ 3న ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియ నాటికైనా టికెట్లు ఖరారు అవుతాయో లేదో చూడాలి.

పోటీపడి ప్రచారం

కాంగ్రెస్ బీఆర్ఎస్ లు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పోటీపడి ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గురువారం అచ్చంపేట వనపర్తి లో భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు ఇంటింటికి గులాబీ జెండా పాదయాత్రల పేరుతో ప్రచారం నిర్వహిస్తున్నారు.. ఈ నెల 31న కొల్లాపూర్ లో కాంగ్రెస్ అధినేత్రి ప్రియాంక గాంధీ రాహుల్ భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. అందరికీ టికెట్లు ఖరారు అయితే మరింత ఉత్సాహంగా ఓటర్లు ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు కదిలే అవకాశాలు ఉన్నాయి. ఇంకా బిజెపి బీఎస్పీల పాత్ర నామమాత్రంగానే ఉంది. మత మౌర్యంతో కూడిన బిజెపిని ఈసారి డిపాజిట్లు రాకుండా చేయాలని ప్రజాస్వామ్యవాదులు మైనార్టీలు భావిస్తున్నారు.

ఆడకూతురు పెండ్లికి ఆర్థిక సాయం



రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని చెరువు తాండ గ్రామ పంచాయతీలోని నర్సింగ్ తండాలో ముడవత్ రాంచెందర్ కూతురు మంజుల వివాహానికి రూ. 10 వేలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డిఅందించిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోరి రవి నాయక్, రాజాపూర్ మండల్ ఎస్టీల మండల్ అధ్యక్షులు పాండు నాయక్, గణేష్ నాయక్, బాసు నాయక్, కిషన్ నాయక్, రవినాయక్,తండా వాసులు, పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని చెన్నవేల్లి గ్రామనికి చెందిన .బోయ నర్సింహులు కూతురు స్రవంతి వివాహనికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధా వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపిటిసి కటికె రాజయ్య, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల రాములు, కటికే నాగేష్, బాబు, కుమార్, బి ఆర్ఎస్ పార్టీ రాజాపూర్ మండల్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు అచ్యుత్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు మల్లేష్, నర్సింగరావు, పరుశు రాం, ఎర్ర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని చెన్నవేల్లి గ్రామంలో పొట్ట సాయమ్మ(52) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధా వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కటికె రాజయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల రాములు, కటికే నాగేష్, బాబు, కుమార్, టిఆర్ఎస్ పార్టీ రాజాపూర్ మండల్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు అచ్యుత్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు మల్లేష్, నర్సింగరావు, పరుశురాం, ఎర్ర కృష్ణ, నాగయ్య, శివకుమార్, జంగయ్య, ఆంజనేయులు, పాల్గొన్నారు.

'ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పక పాటించాలి'

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ హర్షవర్ధన్ అన్నారు. శుక్రవారం త్వరలో జరగనున్న ఎన్నికలలో అవసరమైన భద్రతా ఏర్పాట్ల కోసం కోయిలకొండ మండలం మణికొండ, మల్కాపూర్, కేశవాపూర్, గార్లపాడు, సూరారం, కొత్లాబాద్, యల్లారెడ్డిపల్లి, వింజమూరు పరిధిలోని క్రిటికల్ పోలింగ్ స్థానాలను సందర్శించారు. కోయిల్కొండ మండలం యొక్క పోలీసు అధికార పరిధి మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు పరిధిలోకి వస్తున్నందున, అలాగే అసెంబ్లీ నియోజకవర్గం యొక్క అధికార పరిధి నారాయణపేట జిల్లా పరిధిలోకి ఉన్నందున రెండు జిల్లాల అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు ఈ ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

పోలీస్ అమరవీరులు స్మరిస్తూ సైకిల్ ర్యాలీ



మహబూబ్‌నగర్ : పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీస్ ఫ్లాగ్ డే శుక్రవారం జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి క్లాక్ టవర్, అశోక్ థేటర్ సర్కిల్, బస్ స్టాండ్, మల్లికార్జున సర్కిల్, పాత విద్యాశాఖ కార్యాలయం, ఏన్రసత్యం చౌరస్తా, తెలంగాణ చౌరస్తా వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జోగులాంబ జోన్ డిఐజి ఎల్.ఎస్.చౌహాన్, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసమే పనిచేస్తారని తెలిపారు. ప్రజా జీవన వ్యవస్థ ప్రశాంతంగా సాయంధు పోలీసుల శ్రమ ఎంతో ఉందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా 24 గంటలు పోలీసులు నిగా కాస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ పోలీసులను గౌరవించి మాతో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు మహేష్, శ్రీనివాసులు, రమణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయాలి :ఎమ్మెల్యే

రాజాపూర్ : కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. రాజాపూర్ మండలంలోని బీబీనగర్, కల్లేపల్లి, అగ్రహారం పొట్లపల్లి, గుండ్ల పొట్లపల్లి, గ్రామాలలో భివృద్ధి, సంక్షేమ ఫలాలకు కేంద్రమైన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రార్థన నియోజకవర్గంలోని రాజాపూర్ మండలంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక మండల ప్రజాప్రతినిధులతో కలసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.ముందుగా పలుగుమీది తండాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని పలువురు ఆడబిడ్డలను ఆప్యాయంగా పలకరించి వారితో సంక్షేమ పథకాల అమలు తీరును చర్చించారు.అనంతరం పబ్లిక్ మీటింగ్ లో మాట్లాడుతూ రైతుబంధు పథకాన్ని ఆపాలని నీచ రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెడదాం అని ప్రజలకి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిసిసి చైర్మన్ వాల్యా నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి, మండల నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

'ఎర్రరాజమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి'



హన్వాడ : మండల పరిధిలోని రేపూరు గ్రామంలో మోటార్ సైకిల్ ఢీకొని మృతి చెందిన ఎర్ర రాజమ్మ 43 కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపూర్ గ్రామానికి చెందిన దళితులు దళిత నాయకులు గ్రామస్తులు శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేశారు. గురువారం వేపూరు గ్రామానికి చెందిన ఎర్ర రాజమ్మ ను కొత్తలాబాద్ కు చెందిన వ్యక్తి మోటార్ సైకిల్ ఢీ కొట్టిన ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం లో ప్రమాదానికి కారకులైన శివారెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అయితే మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు నాయకులు రాజీ కుదిరితే ప్రయత్నం చేశారు గ్రామంలో రాజీ కుదరకపోవడంతో గ్రామస్తులు దళితులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషనుకు తరలించారు. అక్కడ గ్రామ పెద్దలు సంఘం నాయకులు రాజీ మాట్లాడుతున్న సమయంలో కొందరు గ్రామస్తులు చంద్రశేఖర్ రెడ్డి పై దాడికి దిగారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు వారిని చదరగొట్టారు ఈ క్రమంలో వేపూరు గ్రామానికి చెందిన కొందరు పోలీసులు మాపై లాఠీలతో కొడతారా అని ఆందోళనకు దిగారు పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై ఆందోళన చేశారు న్యాయం చేయాలని కోరితే బాధితుల ను కాకుండా ప్రమాదానికి కారణమైన వారికి రక్షణ కల్పిస్తున్నారని గ్రామ దళితులు ఆరోపించారు కాగా ఎస్సై రవి నాయక్ ఆందోళన చేస్తున్న వారిని సందడి జరిగిన సంఘటన పై సారి చెప్పి న్యాయం చేస్తానని చెప్పడంతో ఆందోళన విరమించారు గ్రామ పెద్దలు నాలుగు లక్షల 50 వేలకు రాజీ కుదిరించారు.

'కేసీఆర్ బ్లాక్ మెయిల్, సెంటిమెంట్ మాటలు నమ్మొద్దు'





మహబూబ్ నగర్ : ఉమ్మడి జిల్లాల్లో గురువారం అచ్చంపేట, వనపర్తి బి ఆర్ ఎస్ పార్టీ ఆశీర్వాద సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ప్రజలను బ్లాక్మెయిల్ సెంటిమెంట్ మాటలతో మోసం చేసే కుట్ర చేస్తున్నారని, ప్రజలు ఎవ్వరు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న ఓ కేసీఆర్ ప్రజలు ఓట్లేస్తే పాలన చేస్తాం లేదా విశ్రాంతి తీసుకుంటాం అంటూ ప్రజల ముందు మొసలి కన్నీరు కారుస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం సాధించక ఈ తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు ఏ మేలు చేశారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. గత 2018 ఎన్నికలలో పోలింగ్ రోజు రైతుబంధు రైతు భీమా ఇతర సంక్షేమ పథకాల నిధులు ఎన్నికల కోడ్ను ఉల్లంఘించి వారి ఖాతలో జమచేసి ఓట్లతో గద్దెనికి ఇన్నేళ్లు ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారని వారు అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి 7 ఎకరాలకు సాగునీరు అందించినాకనే ఓట్లు అడుగుతానని చెప్పిన మాటలు ఈ జిల్లా ప్రజలు మర్చిపోలేదని వారు అన్నారు. స్థానికంగా ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు ఇసుక మట్టి మైనింగ్ భూకబ్జాలలో అక్రమ సంపాద నుంచి ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారని కేసీఆర్ ఒప్పుకున్నట్లు ఆయన ప్రసంగం ఉందన్నారు. మా పీసీసీ అధ్యక్షుడు ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యక్తి కావడంతో కేసీఆర్ ఏ స్వయంగా ఒప్పుకోవడంతో మేము 14 స్థానాలు గెలుస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిరాజ్ కాద్రి నరహరిరెడ్డి రాముడి యాదవ్ సిజె బెనహర్ పాల్గొన్నారు.

మాచర్లలో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారం



గట్టు : ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా.. మండలంలోని మాచర్ల గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే తనయుడు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్ర ప్రారంభించారు. గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ప్రకటించే ఉత్తుత్తి హామీల భారీన పడవద్దని అన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు హామీలు నెరవేర్చ డంలేదని ఆరోపించారు. మహిళకు ఉచిత బస్సు సౌకర్యం ఉట్టి మాటలే నని స్థానిక బస్సులిపోకు చెందిన ఆర్డినరీ బస్సు ఉంటేనే అనుమతిస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ అని చెప్పి పాత బిల్లులన్ని కట్టాలని కండీషన్లు పెడుతున్నారన్నారు. ఇంట్లో ముగ్గురికి పింఛన్ కట్ చేసి మహిళలకు ఇచ్చే 2000 ప్రోత్సాహక అమౌంట్‌ను ఇస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా సబ్సిడీ కింద రూ. 600లకు గ్యాస్ సిలిండర్ లేదని అన్నారు. నవంబర్ 30 తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంగా కేసీఆర్‌ని, ఎమ్మెల్యేగా నాన్న ని ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ ,ఎంపీపీ జె. విజయ్ కుమార్ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు, సర్పంచ్ సిద్ది రామప్ప, ఎంపీటీసీ షమీమ్ బేగం అలీ, ఉప సర్పంచ్ ఊరుకుంద, గట్టు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బల్గెరా రామకృష్ణ, వెంకటేష్, రాజు గౌడ్ సురేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ ఉస్మాన్ కే వెంకటేష్, కే మౌలాలీ, మురళీకృష్ణ గౌడ్, చిన్న బసప్ప, అయ్యప్ప, మల్లికార్జున్ ఇంజన్న గౌడ్ హుస్సేన్, వడ్డ ఆంజనేయులు నర్సింహులు, రామకృష్ణ వినోద్ మైబు, గోవిందు, సిద్ధూ, ప్రాణేష్, ఆనంద్, కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి కృషి ఎమ్మెల్సీ

ఉండవల్లి : నడిగడ్డ ప్రాంతంలోని సాగునీటి సమస్య పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర దృష్టికి తీసుకెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో చరవాణిలో మాట్లాడించి సాగునీటి తుంగభద్ర డ్యామ్ నుంచి నీటి కేటాయింపుల ప్రకారం తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా నడిగడ్డ ప్రాంతాల రైతాంగానికి నీటిని పారించేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి కృషి చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాదులో ప్రగతిభవన్లో సాగునీటి సమస్య పైన ఇద్దరూ ముఖ్యమంత్రితో మాట్లాడితే సమస్య పరిష్కారం కోసం కృషి చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అధికారులతో ఇండెంట్ పెట్టించి సాగు నీటి విడుదలకు ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ ధనుంజయ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.

రైతుబంధు ఆగితే..
కాంగ్రెస్ నోట్లో మట్టే..?

• జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ



కోస్గి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతుబంధు పథకాన్ని ఆపేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే రైతులే కాంగ్రెస్ వారి నోట్లో మట్టి కొడతారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని మహబూబ్‌నగర్ – తాండూర్ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పేదలకు ఉపయోగపడే దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి వంటి పథకాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సరైంది కాదన్నారు. తెలంగాణ ప్రభు త్వం రైతులకు చేస్తున్న సహాయాన్ని అందకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఉన్నత స్థితిలో ఉన్న రైతులను దీన స్థితిలోకి మార్చేందుకే కాంగ్రెస్ పార్టీ ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ సాయిలు, పీఏసీఎస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి, కౌన్సిలర్ జనార్దన్, వెంకట్, నర్సింహులు, సుభాష్, వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

• ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న



గట్టు : గురుకుల పాఠశాల విద్యార్థులను, తల్లిదండ్రులను మూడుగంటల పాటు గేటు బయట ఎండలో నిలబెట్టిన ప్రిన్సిపాల్‌పై తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గట్టు మండలం దసరా పండగ సెలవుల సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను స్వగ్రామానికి తీసుకొని వెళ్లి మళ్లీ సెలవులు ముగిశాక శుక్రవారం పాఠశాలకు తీసుకొచ్చిన సమయంలో ఒక్కరోజు ఆలస్యం అయిందనే కారణంతో గట్టు మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను పాఠశాల గేటు బయట మూడు గంటల పాటు ఎండలో నిలబెట్టడం సరికాదన్నారు.ప్రిన్సిపాల్ రాణి పై బాల బాలికల పరిరక్షణ చట్టం కింద కేసు నమోదు చేయడంతో పాటు సస్పెన్షన్ వేటు వేయాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు కళ్లెదురుగా కొన్ని మాత్రమేనని, ఇలాంటి సంఘటనలు మరెన్నో నడుస్తున్నాయని తల్లిదండ్రులు ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షుడి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సంఘటన పట్ల తెలంగాణ రాష్ట్ర గురుకుల కార్యదర్శి, జిల్లా కలెక్టర్, గురుకుల పాఠశాల ఆర్సీఓలు విద్యార్థి నుల చదువుపట్ల, మౌలిక వసతులపై జిల్లాలోని గురుకుల పాఠశాలలు, కళాశాలలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.

అనుమానస్పదంగా వ్యక్తి మృతి



ధరూరు : మండల కేంద్రంలోని శుక్రవారం ధరూరు నుంచి మన్నపురం వెళ్లే రహదారి పక్కల రైల్వే ట్రాక్ పక్కన పిల్ల కాలువల వద్ద సాయంత్రం 5 గంటల ప్రాంతంలో రహదారి వెంట వెళ్లే ప్రయా ణికులకు మృతదేహం కంటపడింది. ఈ విషయాన్ని పోలీసు అధికారులకు సమాచారాన్ని చేరవేశారు. భార్య ఫిర్యాదు మేరకు.. అధికారులు పోస్టుమార్టం నిమిత్తం గద్వాల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అల్లపాడు గ్రామానికి చెందిన బొడ్డ్రాయి హనుమంతుగా గుర్తించారు. ఘటనకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉందని ధరూర్ ఎస్సై శివానందం గౌడు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

• గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత





ధరూర్ : కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత అన్నారు. పల్లె పల్లెకు ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గద్వాల నియోజకవర్గం గద్వాల మండలంలోని మదనపల్లి, శెట్టి ఆత్మకూరు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థికి ఆయా గ్రామాల మహిళలు, ప్రజలు మంగళ హారతి పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ మాట్లాడుతూ రోడ్లు, పాఠశాల, మౌలిక సదుపాయాలు లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పొందుపర్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, గంజిపేట్ శంకరన్న, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, నల్లారెడ్డి రెడ్డి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, మదనపల్లి నాయకులు ఆటో అంజిలన్న, శివ, నాగిరెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, పూడూర్ ఈశ్వర్, శెట్టి ఆత్మకూరు ఎంపీటీసీ పద్మమ్మ జమ్మన్న, మాజీ సర్పంచ్ పెద్ద జమ్మన్న, కృష్ణయ్య గౌడ్, ఎల్లప్ప,సుంకన్న,రాజు,ఎర్ర శీలన్న, నాగార్జున్,దినేష్, జహంగీర్, రాములు, ఈడిగోనిపల్లి శ్రీను, సంజన్న,గ్యాంగ్ నరసింహులు, త్రిపాల్, అజయ్, వంశీ, బైని పరుశ, గోనుపాడు గట్టు అంజి, డీకే అంజి, పరమేష్, శ్రీను, సంగాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

గట్టు : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో గద్వాల నియోజకవర్గం గట్టు మండల లోని గొర్లఖాన్ దొడ్డి గ్రామ ఎంపీటీసీ బొజ్జన్న అధ్వర్యంలో గ్రామ వార్డ్ మెంబర్లు, విద్యా కమిటీ చైర్మన్ లతో పాటు 500 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా గట్టు ఇందువాసి తదితర గ్రామాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్ర మంలోని గట్టు సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి వివిధ గ్రామానికి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం



ధన్వాడ : వచ్చే నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ యువజన సంఘం మండల అధ్యక్షులు సునీల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో యువజన సంఘం నాయకులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఎస్ఆర్‌రెడ్డిని ఆదరించాలని అన్నారు. మండలంలోని పలు గ్రామాలు తిరుగుతూ ప్రతి గ్రామంలో సీసీరోడ్లు, తండాలలో పంచా యతీ భవనాలు సీసీరోడ్లు తదితర అభివృద్ధి పనులు చేప ట్టినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రజలు అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు.

గర్జనను జయప్రదం చేయండి

• వై. పాతపల్లి నరసింహ



ధన్వాడ : నవంబర్ 5న హైదరాబాదులో జరగనున్న ఎరకల గర్జన సభను జయప్రదం చేయాలని ఎరుకలి సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై. పాతపల్లి నరసింహ అన్నారు. శుక్రవారం ధన్వాడ మండలకేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎరకల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎరకల గర్జన సభకు జిల్లా, మండలంలోని ఎరుకలి సంఘం నాయ కులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

గద్వాల ప్రాంత అభివృద్ధికి పాటుపడుదాం

• లింగాపురంలో గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్



గట్టు : గద్వాల ప్రాంత అభివృద్ధికి పాటువపడుదామని గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగాపురం గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన గొంగళ్ల రంజిత్ కుమార్ కి గ్రామస్తులు పూలవర్షం కురిపించి బ్రహ్మరథం పట్టి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ.. గద్వాల నియోజకవర్గంలో ఆత్మగౌరవం,విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమంతో పాటు గద్వాల ప్రాంత అభివృద్ధికి పాటుపడుదామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని నడిగడ్డ ప్రజలు బహుజన నాయకుడికి ఒక్కసారి అవకాశం ఇస్తే గద్వాల కోటపైన బహుజన జెండా ఎగురవేసి గద్వాల అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుందామన్నారు.నడిగడ్డ మార్పు కోసం నడిగడ్డ ప్రజల ఆకాంక్ష కోసం, విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమం కావాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నడిగడ్డ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు విజయ్ కుమార్, అవనిశ్రీ, పరశురాముడు, వెంకట్రాములు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు , అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



కందనూలు : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో వచ్చే నెల 3వ తేదీ నుంచి చేపట్టే నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్ కుమార్ నాగర్‌కర్నూల్, అచ్చంపేట కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడిఓసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ స్వీకరించే రోజు నుంచి ప్రక్రియ ముగిసేవరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు సూచికను ఏర్పాటు చేసి ఇతరులను ఎవరిని ప్రవేశించకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే వారితో పాటు మరో నలుగురిని అనుమతించాలని సూచించారు. 11గంటలకు ముందు, మధ్యాహ్నం 3గంటల తర్వాత నామినేషన్లు స్వీకరించొద్దని, నామినేషన్ల స్క్రూటిని ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారనే సమాచారం అభ్యర్థులకు తెలియ జేయాలన్నారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. నామినేషన్ల పూర్తి ప్రక్రియను సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫింగ్ ఆధ్వర్యంలో చేపట్టాలన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియపై అధికారులకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, అదేవిధంగా అభ్యర్థులకు తెలియ జేయాలన్నారు. ఎంకోర్ వెబ్సైట్‌లో అభ్యర్థుల పూర్తి సమాచారాలతో నామినేషన్లను పొందు పరచాలని సూచించారు. ప్రతివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు తెలియపరచాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల సభ్యులకు ఎవరికైనా ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే ముందస్తుగానే తెలియజేసేలా అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ దాఖలైనప్పటినుండి అభ్యర్థుల వ్యయ సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అభ్యర్థుల వ్యయ వివరాలను కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, నాగర్‌కర్నూల్ అచ్చంపేట నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వెంకట్ రెడ్డి, గోపిరామ్, జిల్లాస్థాయి ఎన్నికల నూడల అధికారులు నర్సింగ్ రావు, ఉష, శ్రీనివాస్ బాబు, కలెక్టరేట్ ఎన్నికల సూపరిండెంట్లు జాకీర్ అలీ, చంద్రశేఖర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వాద సభ - ఆరు గ్యారంటీలు ?

- జోష్ మీదున్న బీఆర్ఎస్, ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్
- కేసీఆర్ సభకు జనం కరువు : కాంగ్రెస్
- గ్యారంటీలకు భరోసా లేదు : బీఆర్ఎస్
- ఇరు పార్టీల వాట్సాప్ పోరు
- ఇక ప్రచార యుద్ధమే





(ఫైల్ ఫోటోస్)

మండలంలోని మైలారం గ్రామ సమీపాన రిజర్వాయర్ నిర్మాణం పట్ల సీఎం కేసీఆర్ ఎలాంటి మాట చెప్పలేదు. అందుకు సంబంధించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని దీంతో ఈ ప్రాంతం వారు ముఖ్యంగా మైలారం బల్మూరు కొండనాగుల చెంచుగూడెం అంబగిరి గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పదేపదే రిజర్వాయర్ నిర్మిస్తామని సాగునీరు సాధిస్తామని చెప్పడంతో నిజం అనుకున్నామని.. అది కేవలం ఎన్నికలకే పరిమితమని అనుకుంటున్నారు. రిజర్వాయర్ పేరుతో తాము నిత్యం భయపడే వారమని సీఎం మీటింగ్లో అలాంటి మాటలు ఏవి లేదని తెలియడంతో హర్షం వ్యక్తం చేస్తున్నామని అంటున్నారు. ఆశీర్వాద సభలో మళ్లీ గెలిపించాలని సీఎం కోరడం మరియు ఆరోగ్యారెంటీల కాంగ్రెస్ ను విమర్శించడం పట్ల మండల ప్రజలు చర్చించుకుంటున్నారు తీరు ' నవ తెలంగాణలో..

నవతెలంగాణ -బల్మూరు

అచ్చంపేటలో ఇటీవల సీఎం కేసీఆర్ పాల్గొన్న ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తల్లో జోష్ పెరిగిందని జోరుగా చెప్పుకుంటున్నారు. ఇక బీఆర్ఎస్ ప్రచార రథాలు నియోజకవర్గంలో గ్రామాన తిరిగిందుకు సిద్ధమవుతున్నాయని తమ సత్తా చాటుకుంటామని మండలంలోని ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తూ చెప్పుకుంటున్నారు. అవతలి పార్టీ వారు ఆశీర్వాద సభ అచ్చంపేటలో పెడితే మేము ప్రచార కార్యక్రమమే ప్రారంభించి ప్రజల్లోకి వెళ్ళాన్నామని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. ఆశీర్వాద సభ మీరు పెడితే ఆరు గ్యారెంటీలను ప్రచారం చేస్తూ ప్రజల్లోకి దూసుకెళ్తున్నామని కాంగ్రెస్ వారు చెప్తున్నారు.



అచ్చంపేటలో జరిగిన బహిరంగ సభకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు హాజరు కాలేదని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆశించిన మేరకు ఒక లక్ష మందితో అనుకుంటే సగానికి సగం కూడా రాలేదని కాంగ్రెస్ వారు ఎద్దేవా చేస్తున్నారు. ఖాళీ ట్రాక్టర్లు ఇద్దరు ముగ్గురు ఉన్న ట్రాక్టర్లు మరియు సభా వేదిక వద్ద ఎక్కువ మొత్తంలో ఖాళీ కుర్చీలు కనిపించాయని కాంగ్రెస్ నాయకులు సభ సక్సెస్ కాలేదంటూ కామెంట్లు చేసుకుంటున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్కు ప్రజా ఆదరణ కరువైందని కాంగ్రెస్ వారి వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఒకరిని మించి ఒకరు కామెంట్లు చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలకు భరోసా లేదని అమలుకు సాధ్యం కానివని టిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధికి మారుపేరు బిఆర్ఎస్ పార్టీ అని అచ్చంపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ మరోసారి గెలిచి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించి రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా వాట్సప్ రాజకీయ వేదికలు బల్మూరు ప్రజావాణి పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్ లలో కాంగ్రెస్ బీఆర్ఎస్ వర్గాల వారు ఒకరిని మించి ఒకరు తామే గెలుస్తామంటూ వాట్సప్ నింపేస్తూ పోటీ పడుతున్నారు. టీఆర్ఎస్ పార్టీ వారు ఇచ్చిన హామీలు ఎన్నో అమలు కాలేదని మరోసారి అధికారం లోకి వస్తే ప్రజలపై అనేక భారాలు మోపి అభివృద్ధి ఆటంక పరుస్తారని కాంగ్రెస్ వారు పేర్కొంటుండగా. గత ఎన్నో ఏళ్ళుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుందని అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం లేదని టిఆర్ఎస్ వారు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా పటికి ఇక ప్రచారంలో బలాబలా తేల్చుకుందామని అంటున్నారు. ప్రచార యుద్ధంలో ప్రజలు ఎటువైపు ఆకర్షితులవుతారు. ఎవరిని గెలిపి స్తారు అంటూ మండల ప్రజలు నాయకులు చర్చించు కుంటున్నారు.



(ఫైల్ ఫోటో)

చెంచులకు వసతులు కరువు



- తాగునీటి సమస్య
- సీసీ రోడ్లకు నోచుకోని కాలనీ
- ఆర్డిటి గృహాలే దిక్కు
- మరుగుదొడ్లు లేవు బిల్లులు రాలేదు
- పెన్షన్ రావడం లేదు
- వ్యవసాయం చేసేందుకు భూములు లేవు
- చెంచు కాలనీవాసుల గోడు పట్టించుకోరా





నవతెలంగాణ -బల్మూరు

బల్మూరు మండల కేంద్రంలోని మొల్ల చెరువు చెంచు కాలనీలో ఎంతో కాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులను పడుతున్నామని కాలనీవాసులు తెలుపుతున్నారు. తాగునీటికి ఎలాంటి సౌకర్యాలు లేక గ్రామంలోకి చుట్టుపక్కల వారికి వెళ్లి తాగినదుకు నీళ్లు తెచ్చుకుంటున్నామని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని సంబంధిత గ్రామ సర్పంచుకు పంచాయతీ కార్యదర్శులకు తెలియజేసిన ఫలితం లేకపోవడంతో గత మూడు నెలల క్రితం రోడ్డుపై బైఠాయించి ఖాళీ బిందెలతో రాస్తారోకో కూడా నిర్వహించామని అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎవరు స్పందించక పవడంతో తాగునీటి సమస్య అలాగే ఉన్నదని అన్నారు . చెంచు కాలనీలో సిసి రోడ్లు నిర్మించాలని ఎవరిని అడిగినా పట్టించుకోవడం లేదని తెలిపారు. వర్ష కాలంలో నడవడానికి వీలు లేక చుట్టుపక్కల గుంతలలో మురికి నీరు నిలువ ఉండి ఈగలు దోమలు ప్రబలి అనేక వ్యాధుల బారిన పడుతున్నామని వాపోయారు. సిసి రోడ్లు ఏర్పాటు చేసి చెంచు కాలనీ ప్రజలను ఆదుకోవాలని అధికారులను కోరిన ప్రయోజనం లేకపోయిందని వాపోతున్నారు. ఎన్నికల సమయంలో చెంచులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని నాయకులు ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చి తమతో ఓట్లు వేయించుకున్నారని కానీ నేటికీ ఏ ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వలేదని తెలిపారు. ఆర్డిటి సంస్థ వారు నిర్మించి ఇచ్చిన గృహాలలోనే ఉంటున్నామని అవే మాకు దిక్కు అని తెలిపారు. ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీలు ఇచ్చిన నాయకులు ఈసారి ఓట్లు అడిగేందుకు వస్తే నిలదీస్తామని చెప్తున్నారు. కాలనీలో మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు డబ్బులు వస్తాయని గుంతలు తీసుకోవాలని చెప్పడంతో అన్ని ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ బిల్లులు రాలేదని కాలనీవాసులు తెలిపారు. మరుగుదొడ్లు లేక బహిర్ భూమికే వెళుతుంటామని తెలిపారు. చీర బట్టలు కట్టుకొని బాత్రూములుగా మార్చుకున్నామని తెలిపారు చెంచు కాలనీకి చెందిన లింగమయ్య వెంకటమ్మ భార్యాభర్తలిద్దరికీ ఇప్పటికీ పెన్షన్ రావడంలేదని తెలిపారు. తమకు ఆధార్ కార్డు ఎవరిస్తారు ఎవరు చెప్పలేదని ఆధార్ కార్డు కూడా లేదని తమకు పెన్షన్ కూడా రావడం లేదని తెలిపారు. పెన్షన్ సౌకర్యం కల్పించి తమకు పెన్షన్ డబ్బులు అందేలా చూడాలని కోరుతున్నారు. ఎన్నికల సమయంలో భూములు లేని చెంచులకు భూములు ఇస్తామని వలసలు పోకుండా ఇక్కడే ఉండి వ్యవసాయలు చేసుకోవచ్చుని చెప్పారని కానీ.. ఇంతవరకు ఏ ఒక్కరికి వ్యవసాయం చేసుకునేందుకు వ్యవసాయ భూములు ఇవ్వలేదని తెలిపారు. వ్యవసాయాలు చేసుకునేందుకు భూములు లేక కూలిపరులకు ఉపాధి పనులకు ఇతర వ్యవసాయ పనులకు వెళ్తామని తెలిపారు. చెంచులకు వ్యవసాయ భూములు కచ్చితంగా ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా చెంచులకు సమకూరుస్తున్న నిధులను పథకాలను సంక్షేమ పథకాలను సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు ప్రతిపక్ష పార్టీల వారు యువజన సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారు.

గిరిజనుల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామంటూ అందులో ప్రత్యేకంగా చెంచుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చెప్పుకుంటున్నప్పటికీ.. నల్లమల అటవీ సమీప గ్రామాల చెంచుల జీవన విధానం బతుకుదెరువు దయనీయంగా మారిందని, చెంచుల అభివృద్ధికి కేటాయిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఎటువైపు వెళుతున్నాయని పలువురు సామాజిక, స్వచ్ఛంద సేవ సంస్థల వారు విచారం వ్యక్తం చేస్తున్నారు.గత మూడు పదుల ఏన్లతో పోల్చి చూసినట్లయితే నల్లమల ప్రాంతంలో చెంచుల జీవన విధానం కొంత మెరుగుపడిందని చెప్పవచ్చు. చెంచుల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు అభివృద్ధి కార్యక్రమాలు ఆరోగ్య సంక్షేమ పథకాలు సకాలంలో సరైన విధంగా అందడం లేదని పలువురు చెంచు సేవా సంఘం నాయకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. చెంచులను ఆదుకునేందుకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు సక్రమంగా అందేలా చూడాలని ఆయా గ్రామాల చెంచులు.. మండల కేంద్రంలోని చెంచు కాలనీవాసులు కోరుతున్న ' అభిప్రాయ కథనం నవ తెలంగాణలో





అచ్చంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం : జడ్పీటీసీ అనురాధ



నవతెలంగాణ- అచ్చంపేట

కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అమ్రాబాద్ జడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌటపల్లి, గుంపన్ పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 500 కు సిలిండర్ , ప్రతి రైతుకు ఎకరానికి ?7500 చొప్పున రెండు విడతలుగా 15000 రూపాయలు, అలాగే మహిళలకు ప్రతి మహిళకు 2500 చొప్పున ప్రతినెల చెల్లిస్తుందన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ ఉచిత విద్యుత్తు, ఇలాగే పెద్ద ఎత్తున రైతులకు మహిళలకు మేలు చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పథకాలు ఉంటాయి, కాబట్టి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

హ్యాట్రిక్‌కే ధ్యేయంగా టీఆర్ఎస్ : ఎమ్మెల్యే గువ్వల



అచ్చంపేట రూరల్ : ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన పార్టీ శ్రేణులకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు శుక్రవారం తన నివాసంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో అన్నారు. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ అచ్చంపేట పట్టణానికి ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు విచ్చేసిన సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున అర్షద్వానాలతో ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఈ సందర్భంగా తెలిపారు. వచ్చే నెల 30వ తేదీన మీ అమూల్యమైన ఓటును టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నా మేము ఎంతో సహనంతో ఉన్నామన్నారు. ఇలాంటి దాడులు కొనసాగితే దారులకు ప్రతి దాడి తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పెనిమిళ్ళ గ్రామంలో నా సతీమణి గువ్వల అమలపై దాడికి ప్రయత్నించడం సరికాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కే తులసి రామ్ నాయక్, మాజీ ఎంపీపీ పర్వతాలు ముదిరాజ్, ఎంపీపీ శాంతా బాయి లోక్య నాయక్, పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నాయకుల విమర్శలు : కసిరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే రైతుబంధు విషయంలో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మండపడ్డారు. తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న నవంబర్ రెండవ తేదీ లోపు రైతుల ఖాతాలలో రైతుబంధు డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. నవంబరు రెండు లోపు వృద్యాప పెన్షన్లు, రైతు బంధు తదితర పథకాలను ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే లబ్ధిదారులకు అందజేయాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే రైతుబంధు వద్దని ఫిర్యాదు చేశారంటూ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలు దహనం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రైతులకు ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోవడం వల్ల ఆ నెపాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులపై నెట్టి రాజకీయంగా లబ్ధి పొందేందుకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా బీఆర్ఎస్ కు ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. అధికార పార్టీ నాయకులు ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలని దమ్ముంటే చేసిన అభివృద్ధిని చెప్పి ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. అభివృద్ధి చేయడం చేతగాని నాయకులను నియోజకవర్గంలో నుంచి తరిమి వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై నమ్మకంతోనే నియోజకవర్గంలోని అనేక గ్రామాల నుంచి సర్పంచ్ లు; ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఎవరు ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసిన కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

కాంగ్రెస్ నాయకులు గెలుస్తామని పగటి కలలు కంటున్నారు : ఎమ్మెల్యే



నవతెలంగాణ- కందనూలు

కాంగ్రెస్ నాయకులు గెలుస్తామని పగటి కలలు కంటున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దగాపడ్డ రైతాంగానికి 24గంటల కరెంటు, పెండింగ్‌లో ప్రాజెక్టుల పూర్తి, దేశంలో లేని రైతుబంధు పథకం అమలు చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఇవ్వాలంటే గుర్రాలతో తొక్కించారు. పోలీసులతో కాల్పించారు. 11విడతలుగా రైతుబంధు ఇస్తున్నాం. కాంగ్రెస్ రైతుబంధు పథకాన్ని ఆపాలని ఫిర్యాదు చేయడం దుర్మార్గం. రైతులకు డబ్బులొస్తే కళ్లు మండుతున్నాయా.! రేవంత్, ఉత్తమ్ చీము, నెత్తురు ఉంటే రైతుల మీద ప్రేమ ఉంటే లేఖ ఉపసంహరించుకోవాలి. దొంగ నాటకాలు, ఊసరవెల్లి వేషాలు ఆపండి. రైతుల్లారా కాంగ్రెస్ నమ్మకండి. జాకీ పెట్టినా కాంగ్రెస్ లేవదు. డిసెంబర్ 3వరకే ఆపుతరు. ఆ తర్వాత ఆపగలరా...! కాంగ్రెస్ తీరుకు నిరసనగా ధర్నాలు చేపడతాం. డబ్బులిస్తే టిక్కెట్లు ఇచ్చే కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదు. దోచుకోవడమే కాంగ్రెస్ నైజం పొరపాటున కాంగ్రెస్‌కు అధికారంలోకి వస్తే పేదల భూములు ఉండవు. అందుకే ధరణి తీసేస్తామంటున్నారు. కర్నాటకలో 4గంటల కరెంటే వస్తుంది. మాకు తెలంగాణ శ్రేయస్సు ముఖ్యం అందుకే తెలంగాణలో 24గంటల కరెంటు ఇస్తాం మోదీ సిలిండర్ ధరను పేదలకు గుదిబండగా మార్చింది. రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఓడించారు. కేసీఆర్‌పై పోటీ చేసే దమ్ముందా బీజేపీ బండి సంజయ్‌లా రేవంత్ కనిపించకుండా పోతారు. నియోజకవర్గంలో ఒక దఫా ప్రచారం ముగిసింది. ఎమ్మెల్యే గెలిచాక ఇచ్చిన హామీ మేరకు జిల్లాను, మెడికల్ కాలేజ్ సాధించా మళ్ళీ గెలిచాక ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం, ఐటీ హబ్ ఏర్పాటు చేస్తాను. దామోదర్ రెడ్డి ఆరుసార్లు ఓడిపోయారు. రాజేష్ రెడ్డి కూడా ఓడటం ఖాయం. ఎన్నికల తర్వాత కనిపించకుండా పోతారు. కరోనా టైంలో ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు భరోసా కల్పించా. నాగర్‌కర్నూల్‌పై రాజేష్ రెడ్డికి ఏమీ అవగాహన లేదు. సిఈఓ అంటే ప్రజల జీతగాడు. ఇది కూడా తెలియదా. నాగర్‌కర్నూల్ ప్రజలకు జీతగాడిగా సేవ చేశాను. త్వరలో కాంగ్రెస్ దుకాణం బంద్ అవుతుంది. రైతులకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. రైతుబంధు ఇవ్వాలని లేఖ ఇవ్వాలి. కార్యక్రమంలో జక్కా రఘునందన్ రెడ్డి, బైక్ కానీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన కనీస మౌళిక వసతులు ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం వనపర్తి నియోజక వర్గంలోనీ వనపర్తి, గోపాల్ పేట, రెవల్లి, ఏదుల మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించారు. ఉదయం వనపర్తి పట్టణంలోని బాలికల పాఠశాల, హరిజనవాడ ఉన్నత పాటశాల, తాడిపర్తి ప్రాథమికోన్నత పాటశాల, గోపాల్ పేట జడ్పి హైస్కూల్, బుద్ధారం ప్రాథమిక, ఉన్నత పాఠశాల, పోలికేపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తల్పునూర్ జడ్పిహైస్కూల్, రేవెల్లి జడ్పి హైస్కూల్, ఏదుల ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన కనీస సౌకర్యాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ర్యాంపులు, తాగు నీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం తదితర ఏర్పాట్లు చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడైనా ఏవైనా సౌకర్యాలు లేకుంటే తక్షణమే ఏర్పాట్లు చేసుకోవాలని తహశీల్దార్ లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను సందేశినప్పుడు పాఠశాలల్లోని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బుద్ధారం చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న స్టాటిస్టికల్ సర్విలియన్స్ బృందం తో మాట్లాడారు. నిర్వహిస్తున్న విధులపై ఆరా తీశారు. వనపర్తి తహశీల్దార్ యాదగిరి, గోపాల్ పేట తహశీల్దార్ శ్రీనివాసులు, రేవల్లి తహశీల్దార్ లక్ష్మీదేవి, ఎం. ఈఓ లు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

బియ్యం ఇవ్వని మిల్లులపై చర్యలు : కలెక్టర్

వనపర్తి : రైస్ మిల్ ద్వారా ఎఫ్.సి. ఐ. కు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఒక్క క్వింటాలు సైతం ఇవ్వని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ హెచ్చరించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు మిల్లింగ్ చేసి ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇప్పటి దాదాపు 56 మిల్లులు ఒక్క గింజ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు తో కలిసి మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 158 రైస్ మి ఉండగా 2022-23 సంవత్సరంలో 171682 మెట్రిక్ టన్నుల బియ్యం ఇచ్చేందుకు లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటి వరకు కేవలం 20 శాతం అంటే 34988 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ఎఫ్.సి. ఐ.కి ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో సమీక్ష నిర్వహిస్తూ ఇచ్చిన లక్ష్యాన్ని నెల లోపల పూర్తి చేయాలనీ ఆదేశించినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు 56 మిల్లులు వాళ్లకు కేటాయించిన లక్ష్యం లో ఒక్క క్వింటాలు సైతం ఇవ్వలేదని ప్రశ్నించారు. రాబోయే 10 రోజుల్లో ఒక్కో రైస్ మిల్ నుండి రోజుకు 6 ఎ.సి.కే లు ఎఫ్.సి. ఐ కి అప్పగించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు పూర్తి స్థాయిలో మిల్లులు ఆడిస్తే రా రైస్ రోజుకు 2283 మెట్రిక్ టన్నులు, 580 మెట్రిక్ టన్నులు బాయిల్డ్ రైస్ ఇచ్చే సామర్థ్యం ఉందని తెలియజేశారు. అలాంటప్పుడు మిల్లింగ్ చేయడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. స్పందించిన మిల్లర్ల అసోసియేషన్ నాయకులు ముందుగా 3 ఎ.సి.కే లు సివిల్ సప్లయ్ కు అందించే విధంగా అనుమతించాలని కోరారు. అదేవిధంగా గోదాముల్లో సరైన ఖాళీ స్థలం లేకపోవడం సైతం ఆలస్యానికి కారణంగా చెప్పారు. గోదాముల విషయంలో సమస్య పరిష్కరించడం జరిగిందని ఇచ్చిన లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యం మిల్లుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ ఎస్. తిరుపతి రావు, డి.యం. సివిల్ సప్లయ్ కొండల్ రావు, రైస్‌మిల్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి : కలెక్టర్

బడి ఈడు పిల్లలు బడిలో చదువుకోవాలని బయట పనులు చేయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ వనపర్తి నియోజకవర్గం లోని పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తుండగ బుద్ధారం, పొలికేపాడు మార్గ మధ్యలో ఇద్దరు బడి ఈడు పిల్లలు పత్తి చేలల్లో పనిచేస్తుండగా కలెక్టర్ దృష్టిలో పడ్డారు. వెంటనే కారు ఆపి పిల్లలు వారి తల్లిదండ్రులను పిలిపించి పాఠశాలకు వెళ్లకుండా ఇక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. నిన్ననే పాటశాల తెరిచారనీ పొలంలో కాస్త అత్యవసర పని ఉంటే పిలిపించుకున్నమని పిల్లల తల్లిదండ్రులు సమాధానం ఇచ్చారు.విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసి క్రమం తప్పకుండా రేపటి నుండి చేసుకోడానికి వెళ్ళాలని సూచించారు.

c m y k

లక్ష్మణ్ గౌడ్‌కు డాక్టరేట్



బల్మూరు : మండల పరిధిలోని శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న లక్ష్మణ్ గౌడ్ డాక్టరేటు పట్టా పొందారు. ప్రధానాచార్యులు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మార్గ నిర్దేశంలో రసాయన శాస్త్రంలో మౌలిక రసాయన నానో కణాల సంశ్లేషణ అనే అంశంపై పరిశోధన చేశారు. ఇందుకు గాను ఉత్తం ప్రదేశ్‌లోని లోకల్ యూనివర్సిటీ వారు డాక్టరేటును ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. డాక్టరేటు పొందిన లక్ష్మణ్ గౌడ్‌ను కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.రామచంద్రం, కళాశాల సిబ్బంది శుక్రవారం సన్మానిం చారు.

మల్లయ్య కుటుంబానికి పరామర్శ



వెల్దండ : మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన మెండే మల్లయ్య ఇటీవల క్రిమిసంహారక మందు సేవించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మేండే మల్లయ్య కుటుంబాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు గండికోట రాజు పరామ ర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆస్పత్రి వైద్యుల ను సంప్రదించి మల్లయ్యకు మెరుగైన వైద్య అందించాలని సూచించారు.

29, 30న ఏఐవైఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభలు

కందనూలు : ఈనెల 29 30 తేదీల్లో హైదరాబాద్ మహానగరంలో జరిగే ఏఐవైఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మారేడు శివశంకర్ అన్నారు. పట్టణంలోని లక్ష్మణాచారి భవన్‌లో ఏఐవైఎఫ్ కార్యకర్తల నాగర్‌కర్నూల్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ రెండోసారి అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేసామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేము రెండోసారి అధికారులకు వస్తే నిరుద్యోగులకు ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికీ ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వాడాల బాలపీరు, ఏవైఎఫ్ జిల్లా నాయకులు చిన్నపాగ శ్రీనివాసులు, జి.భాస్కర్, ప్రకాష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే.. సంక్షేమ పథకాల అమలు

- **కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

వెల్దండ : రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అజీలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కలిసి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గడచిన పదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో కెసి ఆర్ మూడోసారి అధికారం చేపట్టడం కోసం రాష్ట్ర ప్రజ లు వేచి చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ గెలుపుతో రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందడం ఖాయ మన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి లక్ష్మీ వెంకటేష్, కల్వకుర్తి



మున్సిపాలిటీ చైర్మన్ సత్యం, ఉప సర్పంచ్ జానకమ్మ, నాయకులు కరుణాకర్ రెడ్డి, రవిగౌడ్, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న సీఎం, ఎమ్మెల్యే

- **మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

నవ తెలంగాణ-అచంపేట్ రూరల్

ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అవాస్తవాలతో ప్రజలను మరోసారి తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ఆయన స్వగృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన అచ్చంపేట నియోజకవర్గ ఆశీర్వాదసభలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పూర్తిగా అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. ఉమామహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించి ఎటువంటి అనుమతులు రాకున్నా ప్రాజెక్టు పనులు మొదలవుతున్నాయని మోసపూరిత ప్రకటనలు చేస్తూన్నారన్నారు. నేటికి 60వేల ఎకరాలకు సాగునీరు అందించామని చెప్పుతున్నా రని, 6వేల ఎకరాలకు కూడా సాగునీరు అందించలేదని సవాల్ విసు



రుతున్నానన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్ను శ్రీనివాసులు, అడ్వకేట్ గంగాపురం రాజేందర్, కౌన్సిలర్లు గార్లపాటి శ్రీనివాసులు, గౌరీశంకర్, జడ్పీటిసి సభ్యులు మంత్రియా నాయక్, నాయకులు ఎ.కాశన్న యాదవ్, నల్లపు శ్రీనివాసులు, కటకం రఘురాం, భాష్కర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి

నవతెలంగాణ-తిమ్మాజిపేట

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి పూర్తిస్థాయిలో అందుతాయని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచికుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ప్రజా చైతన్య యాత్ర గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలో బావాజీపల్లి, గుమ్మకొండ, అప్పాజీపల్లి, కొడుపర్తి గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అబద్దాల మేనిఫెస్టో ప్రజల ముందుకు వచ్చి మూడోసారి



మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఇచ్చి ఆమెకు కృతజ్ఞతలు తెలిపే బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి సంతకం తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గతంలో ప్రకటించిన మేనిఫెస్టో ఏనాడు సక్రమంగా అమలు చేసిన సందర్భాలు లేవని మళ్లీ సాధ్యం కానీ కొత్త మేనిఫెస్టో ఓటర్లకు ఎంతకైనా మోసానికి దిగజారుతాడని ఆయన మోసాలకు మోసపోకూడదని ప్రజలకు ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించి కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, నాయకులు శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజ్, హర్షవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, అశోక్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దావిద్ పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమపథకాలే పార్టీని గెలిపిస్తాయి..

- **జెడ్పీచైర్‌పర్సన్ బీ.శాంతకుమారి రవీందర్**



ఊర్కొండ : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమపథకాలే కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా, జడ్చర్ల శాసనసభ్యులు చర్లకోల లక్ష్మారెడ్డిని మళ్లీ మంత్రిగా గెలిపించి తీరుతాయని జెడ్పీచైర్ పర్సన్ బీ.శాంతకుమారి రవీందర్, బీఆర్ఎస్ మండల అద్యక్షులు ద్యాప వీరారెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని వారు గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మెనిఫెస్టోను వందకు వందశాతం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తారన్నారు. అంతకుముందు ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, చెర్లకోల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాదించి మంత్రి పదవీ చేపట్టాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగా నర్సంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాంస్కృతిక అద్యక్షులు బాద్మీ శివకుమార్, కో-ఆప్షన్‌మెంబర్ ఖలీల్‌పాషా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, గిరినాయక్, జంగయ్య, రమేష్, అరుణమ్మ, అమరేశ్వర్‌రెడ్డి, నాగోజీ, శేకర్‌యాదవ్, రవి, సందీప్, సిద్దు, కొమ్ము శ్రీను, మనోహర్, శ్రీశైలం, చంద్రకాంత్, గోపి, శ్రీకాంత్, అంజీ, శ్రీశైలం, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాదిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఊర్కొండ : మండల పరిదిలోని రేవల్లి గ్రామ సర్పంచ్ బొబ్బిలి సాంబశివుడు తల్లి జగదాంబ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చెర్లకోల లక్ష్మారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి బాదిత కుటుంబాన్ని పరామర్శిం చారు. కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి సునిత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంగాపురం గోపాల్‌రెడ్డి, ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, గిరినాయక్, వైస్‌ఎంపీపీ అరుణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ లావణ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అద్యక్షులు శేకర్‌యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని నర్సింగరావు పల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రధాన అనుచరులు బొల్లి రఘుపతితో పాటు గ్రామానికి చెందిన 15 మంది యువకులు శుక్రవారం కొల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్లా రాజేష్‌రెడ్డి నివాసంలో మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు 20 మంది బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. కూచు కుల్లా రాజేష్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిజినపల్లి మండల అధ్యక్షుడు కూచుకుల్లా సుహాసన్ రెడ్డి, గంగారం గ్రామం కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి, వీరేందర్, శ్రీనివాసులు, రాజేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండల పరిధిలోని పెనిమెళ్ళ గ్రామానికి చెందిన 10 మంది బీఆర్ఎస్ నాయకులు గువ్వల బాలరాజు వైఖరి నచ్చక బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి శుక్రవారం సీబీఎం ట్రస్ట్ చైర్మన్, అమ్రాబాద్ జడ్పిటిసి డాక్టర్ అనురాధ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

కోడేరు : కొల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో



భారీగా ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కోడేరు మండలంలోని గుట్ట, ఖానాపూర్, కోడేరు వడ్డే వాడల నుండి బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో ఖానాపూర్ మేస్త్రి కురుమయ్య కోడేరు మ్యాతరి చిటికల చంద్రయ్య, గుట్ట మాల మహానంది, ఎస్సీ కాలనీ కిష్టయ్య, వడ్డెవాడకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు.



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్‌ను వీడి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 20మంది బీఆర్ఎస్‌ని వీడి మండల ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత, మాజి మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరా రు. జూపల్లి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ మురళీధర్, మాజీ ఎంపిటిసి దండు నరసింహ, ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.



జూరాల కాల్వకు గండి

ఆత్మకురు : వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం జూరాల, గుంట్టీపల్లి గ్రామాల మధ్య జూరాల ఎడమ కాలువకు అనుబంధంగా ఉన్న ఆరవ డిస్ట్రిబ్యూటరీ కాలువకు శుక్రవారం ఉదయం గండి పడినది, దీనితో సమీపంలోని నీరు వెళ్ళడంతో అక్కడి పంట పొలాలు నీటితో మునిగాయి, దీనితో చేతికొచ్చిన పంట నీటిలో మునుగడంతో రైతులు ఆందోళన వ్యక్తపరిచారు. ఇట్టి కాల్వ వలన దాదాపు పది గ్రామాలకు పంట పొలాలకు నీరు వెళుతుంది. ఆ ప్రాంత రైతులు ఆందోళనల చెందుతున్నారు. కావున సంబంధిత అధికారులు తీసుకొని అతి కాలువ గండిని పూడ్చి, నీటి సరఫరా అందించాలని రైతులు కోరుతున్నారు.

దర్గా ఉత్సవాలు ప్రారంభం

ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రంలో వెలిసిన మహబూబ్ హుసేన్ దర్గా ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమైనాయి. ఇట్టి ఉత్సవాలు నెల రోజులపాటు కొనసాగనున్నాయి. కోరిన కోరికలు తీరుతాయని ప్రజల విశ్వాసం. ముస్లిం క్యాలెండర్ ప్రకారం శుక్రవారం గార్మి నెల ప్రారంభమవుతుంది. మూడు రోజులపాటు దర్గాలో ఉర్సు జరుగుతాయని నిర్వాహకులు జిలాని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

అత్మకూర్ : మక్తల్ నియోజకవర్గం టిపిసిసి అధికార ప్రతినిధి, కాంగ్రెస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, బీజేపీ దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు నాయకులు జయన్న తదితరులు శుక్రవారం మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఆంజనేయులు గౌడ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షురాలు చిట్టెం సుచరిత, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, చెరుకుపల్లి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'భారీ మెజారిటీతో ఆలను గెలిపించుకుందాం'

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించు కుందామని బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వడ్డే రాములు అన్నారు.



మండలంలోని దుప్పల్లిలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్‌రెడ్డి, మండల కో-ఆర్డినేటర్ హనుమాన్ రావ్, సర్పంచులు శివశంకర్, వాకిట సత్యం, ఉప సర్పంచ్ మనివర్ధన్, నాయకులు నాగన్న యాదవ్, మహదేవన్ గౌడ్, వెంకట్రాములు యాదవ్, రాజవర్ధన్ రెడ్డి, మహేష్, లక్ష్మి నారాయణ, ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

రైతుల జీవితాలతో చెలగాటమాడొద్దు

- విలేకరుల సమావేశంలో మంత్రి నిరంజన్ రెడ్డి
- వందేళ్లు దాటినా కాంగ్రెస్‌కు పరిణతి లేదు

నవతెలంగాణ-వనపర్తి

రాజకీయాల కోసం రైతుల జీవితాలతో చెలగాటం ఆడతారా అని కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉద్దేశించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాల కోసం రైతులను బలి చేయొద్దని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాజకీయాల కోసం రైతుబంధు వద్దని కాంగ్రెస్ ఎలా చెబుతుందని నిలదీశారు. వందేళ్ల వయసు దాటినా కాంగ్రెస్ పార్టీకి రాజకీయ పరిణతి లేదని, రాజకీయ అవలక్షణాలు వదిలించుకోవడం లేదని, వాటిని వదిలించుకుంటేనే రాజకీయ భవిష్యత్తు ఉంటుందని సూచించారు. రైతుబంధు ఎన్నికల కోసం కాదని, కామన్ సెన్స్ లేని పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు 11విడతలలో రూ.72,815కోట్లు రైతుల ఖాతాలలో జమచేశామన్నారు. ప్రతి సీజన్‌లో ఎకరాల



వారీగా రైతుబంధు జమచేస్తున్నామన్నారు.ఏడు వేల కొనుగోలు కేంద్రాలు గ్రామాల్లో పెట్టి రైతులకు రవాణ ఖర్చు లేకుండా తెలంగాణ ప్రభుత్వం కల్లాల వద్ద వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నద న్నారు. ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యాక కొత్త పథకాలు, కొత్త ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉండవన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, నాగం తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు కంచె రవి, పుట్టపాకుల మహేష్, నాగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన హైకోర్టు న్యాయవాది..

హైకోర్టు న్యాయవాది రాధ జగత్‌పల్లి విష్ణు ఆధ్వర్యంలో 30మంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్లో చేరిన చెన్నూరు సర్పంచ్..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం చెన్నూర్ సర్పంచ్ శేషారెడ్డి మంత్రి సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని మంత్రి తన గృహంలో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. శేషారెడ్డితో పాటు జెడ్పీటిసి మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సంధ్య తిరుపతయ్య, మండల పార్టీ అధ్యక్షుడు జి.కోదండం ఆధ్వర్యంలో మరో 20మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాగం తిరుపతి రెడ్డి , చెన్నూరు గ్రామస్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి : కలెక్టర్

నవతెలంగాణ-రేవల్లి

నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన కనీస మౌళిక వసతులు ఉండాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం వనపర్తి నియోజకవర్గంలోనీ వనపర్తి, గోపాల్ పేట, రెవల్లి, ఏదుల మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించారు. వనపర్తి పట్టణంలోని బాలికల పాఠశాల, హరిజనవాడ ఉన్నత పాటశాల, తాడిపర్తి ప్రాథమికోన్నత పాఠశాల, గోపాల్‌పేట జడ్పిహైస్కూల్, బుద్దారం ప్రాథమిక, ఉన్నత పాఠశాల, పోలికేపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తల్పునూర్ జడ్పిహైస్కూల్, రేవెల్లి జడ్పిహైస్కూల్, ఏదుల ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన కనీస సౌకర్యాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ర్యాంపులు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం తదితర ఏర్పాట్లు చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడైనా ఏవైనా సౌకర్యాలు లేకుంటే తక్షణమే ఏర్పాట్లు చేసుకోవాలని తహశీల్దార్‌లను ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.



బుద్దారం చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న స్టాటిస్టికల్ సర్విలియన్స్ బృందంతో మాట్లాడారు. నిర్వహిస్తున్న విధులపై ఆరా తీశారు. వనపర్తి తహశీల్దార్ యాదగిరి, గోపాల్ పేట తహశీల్దార్ శ్రీనివాసులు, రేవల్లి తహశీల్దార్ లక్ష్మీదేవి, ఎంఈఓలు, పంచాయతీ సెక్రటరీలు, కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

ఇండో టిబెటిన్ బోర్డర్ పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ : ఎస్పీ

నవతెలంగాణ-వనపర్తి

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లగ్ మార్చ్ కవాతు నిర్వహించామని ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతును పాలిటెక్నిక్ కాలేజ్ నుండి ప్రారంభమై వివేకానంద చౌరస్తా, టౌన్ పోలీస్ స్టేషన్, శంకర్ గంజ్, గాంధీ చౌక్, గాంధీ నగర్, మారెమ్మ కుంట, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్, బస్ డిపో మీదుగా టౌన్ హాల్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, బరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించామన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. డిఎస్పి ఆనందరెడ్డి, కేంద్ర సాయుధ బలగాల అసిస్టెంట్ కమాండెన్స్ టీ రాబిన్, ప్రమోద్ జా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, సిఐలు మహేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, రత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, ఎస్సై యుగంధర్ రెడ్డి, జయన్న, జలంధర్ రెడ్డి, ఆర్ఎస్ఐలు, వినోద్, సురేందర్, పోలీసులు కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

పలు చోట్ల తనిఖీలు..

ఆత్మకురు : వనపర్తి జిల్లాలో నవంబర్ 30న శాసనసభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆత్మకూర్, అమరచింత పట్టణాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ రక్షిత మూర్తి పరిశీలించారు. అమరచింత, బాలుర ఉన్నత పాఠశాల, బాలికల హై స్కూల్, ఉర్దూ మీడియం స్కూల్స్, అదేవిధంగా ఆత్మకూర్ పట్టణంలోని హైస్కూల్, గ్రామపంచాయతీ భవనాలను పరిశీలించారు. అమరచింత మండల పరిధిలోని నాగలకాడ ఊరు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్టును ఎస్పీ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ రత్నం, అమరచింత, ఆత్మకూర్ ఎస్ఐలు జగన్ మోహన్, నరేందర్ పాల్గొన్నారు.

చెరుకు రైతు సంఘం డిమాండ్ నోటీసుపై చర్చలు

నవతెలంగాణ-ఆత్మకూరు

కృష్ణవేణి సంఘం, కృష్ణవేణి చక్కెర పరిశ్రమ యజమానులకు సంఘం డిమాండ్లపై చర్చలు జరిగినట్లు సంఘం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వాటిలో 8 డిమాండ్లు చర్చలు జరుపగా వాటిలో ఆరు డిమాండ్లకు అంగీకారం కుదిరినట్లు వారు పేర్కొన్నారు. మిగిలిన డిమాండ్లు ఇంకోసారి చర్చించి నిర్ణయం కోరినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా చెరుకు టన్ను కు కటింగ్ ధర 560 ,ఎద్దుల బండి టన్నుకు 110 రూపాయలు (డ్రైవర్ బతా 400 రూపాయలు,చికెన్ ఇవ్వాలి) మహారాష్ట్ర లేబర్ కు మాత్రం కటింగు ,ట్రాన్స్పోర్ట్ కలిపి ?850 ఎకరానికి ,సంక్రాంతి పండుగ తర్వాత 500 రూపాయలు పెరిగిన కటింగ్ ధరలు యాజమాన్యం రవి గారు బరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. కటింగ్ ట్రాన్స్పోర్ట్ అన్ని ఫోను టన్నుకు మూడు వేల రూపాయలతో డిమాండ్ నోటిసు ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. అయితే ఏమి కూడా రైతులు పెంచవద్దని యాజమాన్యం నిర్ణయిం చిన ధరకే కోతలు



కోయిస్తామని హామీ ఇచ్చినట్లు వారి పేర్కొన్నారు. చక్కెర పరిశ్రమ అక్టోబర్ 2 లేదా 5వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఇట్టి కార్యక్రమంలో కృష్ణవేణి చక్కెర పరిశ్రమ యాజమాన్యంఈడి రవి,విపి శ్రీనివాసులు, హెచ్ ఒడి రామ్మోహన్ ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజన్న ,ఉపాధ్యక్షులు వాసారెడ్డి ,ఆంజనేయులు, సహాయ కార్యదర్శి బి రవి, వెంకటేష్వర్ రెడ్డి ,నారాయణ, ఉమ్మడి జిల్లా సంఘం సభ్యులు, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు P.Ravi Nayak S/o P.Taghur Nayak, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

A plot,with plot area 181.22 Sq.yards,in sy no.356 situated at Kothkota village,kothakota mandal Wanaparthy dist.,**bounded by;**
East:plot of Ramulu Goud.
West:plot of Pakala Venkat Reddy.
North:12 feet wide road.
South:plot of Janardhan Goud.

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Plathavath Sreeramulu S/o Plathavath Peethambar, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House open plot total extent 472.22 sq.yards,in sy.no.861 Voo3,in block No.47,situated within the limits of Mettupally,Wanaparthy Town & Dist.,**bounded by;**
East:12 ft Road.
West:place of P.Hanumanthu Naik
North:place of M.Swami Naik
South:place of P.Venkataiah

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mohd Ismail S/o Abdul Raheem, వారికి ఇచ్చు LO AN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-10-2023 నుండి 31-10-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing No.43,total extent 67.08 sq.yards,in sy.nos.155/A3,156/AA,157/A.184/A1,182/A,164/A,182/AA,164/AA,182/E,164/E,164/A,155/A3,157/A,182/A,164/AA,182/AA,164/E,182/E,164/A,184/A1,164/AA,164/E, situated within the limits of Appayapally Village of Wanaparthy Mandal & Dist.,**bounded by;**
East:33 ft Road.
West:land of others & temple
North:plot no.44
South:plot no.42

K. CHANDRA MOULI
ADVOCATE
MAhaboob nagar
cell no: 9440330760

కరువు మండలంగా ప్రకటించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ
- పంటలను పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకులు



అలంపూర్ : జిల్లావ్యాప్తంగా సరైన వర్షాలు కురువక పోవడంతో వర్షాధారమైన పంటలు ఎండిపోయాయని, అధికారులు జిల్లాలో ఏండిన పంటలను గుర్తించి కరువు జిల్లాగా ప్రకటించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి ఆధ్వర్యంలో అలంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ సరైన వర్షాలు లేక మొక్కజొన్న, పత్తి, పొగాకు, ఉల్లి, కంది, మిరప తదితర పంటలు ఎండిపోయాయని అన్నారు. విత్తనాలు, ఎరువు, పురుగుమందులు, తదితర సాగు ఖర్చులుగా పెట్టుబడి రూపంలో ఎకరాకు దాదాపు రూ.30వేలు ఖర్చు చేశారని, పంటలు ఎండిపోవడంతో రైతు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఎన్నికల హడావిడి చేస్తూ రైతులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. తక్షణం ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వం నుంచి సహాయం అందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రేపల్లే దేవదాస్, జి.రాజు, జీకే.ఈదన్న, పరంజ్యోతి, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ



నారాయణపేటటౌన్ : దళిత, గిరిజన, మహిళలు, పేదలపై జరుగుతున్న దాడులకు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని, రాజ్యాంగ హక్కులు అమలు చేయాలని ప్రజా వ్యతిరేక విధానాలపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ), కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం గడిమున్‌కన్ పల్లి గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవడం, రిజర్వేషన్‌లు ఎత్తివేయాలనే ఆలోచనను విరమించుకొవాలని కోటి సంతకాలు లక్షలాదిమంది దళిత గిరిజనులతో డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమంను జయప్రదం కోసం గ్రామ, పట్టణ కేంద్రాలలో కేంద్ర ంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, జనరల్ బాడీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగు సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివకుమార్, ప్రకాష్, అనిల్, తొట్టి హన్మంతు, రాములు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

అలంపూర్ : మండలకేంద్రంలోని హరిత హోటల్ వెనకాల శుక్రవారం ద్విచక్ర వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా రూ. 28వేల 600ల విలువచేసే మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలుకు చెందిన రతన్‌కుమార్ బెల్ట్ షాపులో విక్రయించేందుకు మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. 3.6 లీటర్ల మద్యాన్ని, ఒక బైకును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



పార్లమెంటు ముట్టడిని జయప్రదం చేయండి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ



ఉండవల్లి : డిసెంబర్ 4న లక్షలాది మందితో జరిగే పార్లమెంటు ముట్టడిని జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ కోరారు. శుక్రవారం అల్లంపూర్ చౌరస్తా లోని విశ్వశాంతి డిగ్రీ కళాశాలలో దళిత సమ్మేట్టు జిల్లా సమస్యలపై కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా ఉన్న దళిత సమస్యలను పరిష్కరి ంచడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సామాజిక దళిత సంఘాల ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని అట్టడుగు కులాల ప్రజానీకానికి ఉపాధి అందించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, భూమిలేని వారికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని , లౌకిక సామవాద పట్టిక నుంచి రాజ్యాంగం పీఠం నుంచి తొలగించాలని, ప్రజా సామ్య న్యాయానికి తూట్లు పొడిచారని , ఎస్సీ , ఎస్టీ , బీసీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో పోలీస్ స్టేషన్ బెయిలు ఇవ్వకూడదని తదితర డిమాండ్లను పరిష్కారం కోరుతూ నవంబర్ 1 నుంచి 7 వరకు సంతకాల సేకరణ చేపట్టాలని పేర్కొన్నారు. డిసెంబర్ 4 చలో పార్లమెంటు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాజు. వ్యవసాయ కార్మిక సంఘం ఇన్చార్జి దేవదాసు, మాల మహానాడు రంగమని, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి , ప్రజానాట్య మండలి కళాకారులు ఆశన్న , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం.. బీఆర్ఎస్ మేనిఫెస్టో



- ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగణ - జోగులాంబ గద్వాల

బీఆర్ఎస్ మేనిఫెస్టో పేదలకు వరం అని ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా .. శుక్రవారం ధరూర్ మండలంలోని నర్సన్ దొడ్డి, వామాన్ పల్లి, జీరబండ, గూడెం దొడ్డి, పెద్దపాడు, భీంపురం, యమునోనీ పల్లి, రేవులపల్లి, చింతరేవుల గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత , సీఎం కేసీఆర్ బలపరిచిన గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరించారు. ముందుగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని స్పష్టం శారు. కనుమరుగవుతున్న కులవృత్తులకు ప్రభుత్వం చేయూతనిచ్చిందన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెసోళ్లు కల్లబొల్లి మాటలు చెబుతారు, బీజేపీ బూటకపు మాటలు చెబుతోందని, వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలబెట్టారన్నారు. గద్వాల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించి తనను ఆశీర్వ దించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, వివిధ గ్రామాల సర్పంచులు విజయ భాస్కర్ రెడ్డి , రామ కృష్ణ నాయుడు, శిల్ప ప్రభాకర్ గౌడ్, ఎంపీటీసీలు, కో ఆప్షన్ నెంబర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహులు, జిల్లా ఉపసర్పంచ్ రంజిత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు , శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, భీమ్ రెడ్డి, డీఆర్ శ్రీధర్, శ్రీనివాసరెడ్డి, విజయ రెడ్డి,రాజా రెడ్డి, కురవ శ్రీను వెంకటేష్ నాయుడు , సుధాకర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, మేనేష్ మారోజు, రామన్న, భగీరథ వంశీ , హనుమంతు రెడ్డి, రామ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌వీఆర్ రాజు, ముని రెడ్డి , రఘునాథ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, ఈశ్వర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు జాంపల్లి భరత సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు విసిగెత్తారు

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఏ ఇంటికీ వెళ్లిన 99శాతం ప్రజలు విసిగిపోయి బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని మీకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని చెబుతున్నారని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిమ్మాజీపేట మండలంలో గుమ్మకొండలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూచుకుల్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల స్పందన కాంగ్రెస్ వైపు పెద్ద ఎత్తున ఉందని ప్రతి గ్రామాలలో ఎక్కడికి వెళ్లినా ఘనంగా స్వాగతం పలికి అన్న మీకే ఓటు వేస్తామని అంటున్నారనీ తెలిపారు. గ్రామాలలో చేసిన పనులన్నీ కాంగ్రెస్ పార్టీ పనులే ఉన్నాయని మేము ఉంటున్న ఇందిరమ్మ ఇండ్లే పెన్షన్లు కూడా రాజశేఖర్ రెడ్డి ఇచ్చినవే అని గతంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా దామోదర్ రెడ్డి ఉన్నప్పుడు సీసీ రోడ్లు తన అభివృద్ధి పనులు వేసినయే తప్ప ఇప్పుడు మాకు ఎటువంటి లబ్ధి చెందలేదని ప్రజలు తమతో చెబుతున్నారని అన్నారు. తండాలకు వెళ్లినప్పుడు రోడ్లు సరిగా లేవు అని ఆరోపించారు. రాజేశ్వర్ రెడ్డికి ఏం తెలుసుఅనీ నాగర్కర్నూల్ పొడవు తెలవదు అడ్డం తెల్వదని ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతున్నారు. నేనొక డాక్టర్ ని.. చదువుకున్నవాడిని ఈ ప్రాంతీయ వాదిని, నాగర్ కర్నూల్ మండల వాసిని, పుట్టి పెరిగింది ఇక్కడే అని అన్నారు. ఎమ్మెల్యే మర్రి 12 సంవత్సరాల క్రితం బై ఎలక్షన్ లో ఇక్కడికి వచ్చారని మొదటగా ఎమ్మెల్యేగా ఓడిపోయి అదృష్టవశాతు తెలంగాణ గాలిలో గెలిచి రెండో సారి మళ్లీ మోసం చేసి గెలిచారన్నారు. నవంబర్ 30న నాగర్ కర్నూల్ నియోజకవర్గ బడుగు బల హీన వర్గాలు, చదువుకున్న వారు , బిజినెస్, సామాన్యులు ఆయనకు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. నేను ఏ ఊరికి వెళ్ళినా స్వచ్ఛందంగా జనాలలో తిరుగుతున్నాను ఆయన మాత్రం నోటిఫికేషన్ వచ్చేవరకు పోలీసులను వెంబడి వేసుకొని తిరుగుతున్నాడు. పోలీసులతో రాజకీయం చేస్తున్న మన ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ ప్రజలు తగిన తీర్పు ఇస్తారన్నారు. నీళ్ల కోసం అడిగితే పోలీసులతో కొట్టించడం జరుగుతుందన్నారు. నాగర్కర్నూల్ వాసుల గురించి మీకు తెలవదు చాలా మంచివారు.. అమాయకులు వాళ్లను మోసం చేస్తే రెండు సార్లు నమ్మారు.. ఇంక మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని, నాగర్ కర్నూల్ లో తప్పకుండా కాంగ్రెస్ జెండా ఎగురవే స్తున్నామనీ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, నాయకులు శ్రీనివాస్, బహ దూర్ , వివేకానంద రెడ్డి , హర్షవర్ధన్ రెడ్డి , దానం బాల రాజ్ , రవీందర్ రెడ్డి , దామో దర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి , బెన్నీ గోపాల్ రెడ్డి , సహాదేవ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.